ANN తెలుగు

Follow: @ANNTELUGU

07-04-2025

మహా పత్రిక

సోమవారం, హైదరాబాద్ సంపుటి- 22 సంచిక- 126 పేజీలు-08 వెల-రూ.6

PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/09316 WWW.EPAPER.MAHAADAILY.COM

టాప్ న్యూస్

సీపీఎం నూతన ప్రధాన కార్యదర్శిగా బేబి

- కేరళకు చెందిన మాజీమంత్రికి అవకాశం

02



కే.డబ్ల్యూ.డి.టి-2 ముందు విచారణకు రెడీ

- న్యాయవాదుల బృందానికి సంపూర్ణ సహకారం
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

03

ట్రంప్..పై అమెరికా రివర్స్

- నిరసనలు షురూ
- ట్రంప్, ఎలాన్ మస్క్‌లకు వ్యతిరేకంగా భారీ ర్యాలీలు

02



పేదవాడి ఇంటికి.. సామాన్యుల సీఎం

నేలపై కూర్చొని.. సన్నబియ్యం భోజనం

పేదవాడి కంచంలో సన్నబియ్యం.. కళ్ళల్లో ఆనందం చూశానన్న సీఎం రేవంత్

ముఖ్యమంత్రితో పాటు డిప్యూటీ సీఎం భట్టి , మంత్రులు పొంగులేటి, తుమ్మల

పినపాక నియోజకవర్గం సారపాకలో లబ్దిదారుడు శ్రీనివాస్ ఇంట్లో భోజనం

ముఖ్యమంత్రి సింప్లిసిటీపై స్థానికుల ప్రశంసలు

భద్రాచలం, సారపాక, మహా: తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన సన్నబియ్యం పథకానికి అపూర్వస్పందన లభిస్తున్న నేపథ్యంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా సామాన్యుడిలా లబ్దిదారుడి ఇంటికి వెళ్ళి సన్నబియ్యంతో వండిన భోజనం మంత్రులతో కలిసి చేశారు. భద్రాచలం సీతారామ కల్యాణానికి వెళ్ళిన సీఎం రేవంత్ రెడ్డి పక్కనే ఉన్న సారపాకలో రేషన్ బియ్యం లబ్దిదారుడు శ్రీనివాస్ ఇంటికి వెళ్ళి.. ఆత్మీయంగా పలకరించి నేలపై కూర్చొనే సన్నబియ్యం భోజనం చేశారు. నాణ్యమైన బియ్యాన్ని తక్కువ ధరకే అందిస్తూ, పేద ప్రజలకు ఆహార భద్రతను కల్పించడంలో సన్నబియ్యం పథకం కీలక పాత్ర పోషిస్తోంది. ఇప్పటికే రేషన్ దుకాణాల వద్ద లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో క్యూ కడుతున్నారు.

మిగతా 2లో

అంతా రామ మయం

భద్రాచలంలో వైభవంగా సీతారాముల కల్యాణం

మిథిలా మైదానంలో కల్యాణ క్రతువు

పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు

ముత్యాల తలంబ్రాలు సమర్పించిన సీఎం రేవంత్ రెడ్డి దంపతులు

తొమ్మిదేళ్ళ తర్వాత వైభవం.. భక్తుల హర్షం

రాష్ట్రవ్యాప్తంగా కనుల పండుగగా శ్రీరామనవమి వేడుకలు, హైదరాబాద్ లో శోభాయాత్ర

భద్రాచలం, ఖమ్మం, మహా: శ్రీరామ నవమి సందర్భంగా భద్రాచలంలో శ్రీసీతారాముల కల్యాణ మహోత్సవం కనుల పండువగా సాగింది. అభిజిత్ లగ్నంలో శ్రీరామచంద్రమూర్తి సీతమ్మవారి మెడలో మాంగళ్య ధారణ చేశారు. మిథిలా మైదానంలో ఈ కల్యాణ క్రతువును ఆలయ పండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ మహోత్సవాన్ని తిలకించేందుకు తెలుగు రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. దీంతో భద్రాచలం వీధులన్నీ రామ నామస్మరణతో మార్మోగాయి. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. తన సతీమణి గీతతో కలిసి వేడుకల్లో పాల్గొన్నారు. మిథిలా మండపంలో ఉదయం 10.30 గంటలకు కల్యాణ పూజలు ప్రారంభమయ్యాయి. మధ్యాహ్నం 12.30 గంటలకు పూర్తయ్యాయి. వేద మంత్రోచ్చరణ మార్మోగుతుండగా అభిజిత్ లగ్నం సమీపించగానే జీలకర్ర బెల్లం మిశ్రమాన్ని శ్రీ సీతారామచంద్రుల వారి శిరస్సుపై పెట్టారు. ఇది శుభ ముహూర్తం. జగత్ కల్యాణ శుభ సన్నివేశం. తలంబ్రాల వేడుక అనంతరం బ్రహ్మ బంధనం వేశారు. దీన్ని బ్రహ్మముడి అంటారు. చతుర్వేదాలతో నూతన దంపతులకు ఆశీర్వచనం పలికారు. సాధారణంగా మంగళసూత్రంలో రెండు సూత్రాలు ఉంటాయి. ఇక్కడ భక్త రామదాసు ఎంతో వాత్సల్యంతో తయారు చేసిన పతకాన్ని కలిపి మూడు సూత్రాలను సీతమ్మ వారికి ధరింపజేయడం ఈ క్షేత్రం ఆచారం.

ముత్యాల తలంబ్రాలతో సీఎం రేవంత్ దంపతులు

ఈ వేడుక కోసం దేవాదాయ శాఖ భారీ ఏర్పాట్లు చేసింది. సంప్రదాయం ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం తరపున స్వామివారికి ముత్యాల తలంబ్రాలు, పట్టువస్త్రాలు సమర్పించి, కల్యాణాన్ని వీక్షించారు. కల్యాణాన్ని వీక్షించేందుకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దంపతులు, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దంపతులు, తుమ్మల నాగేశ్వరరావు కొండా సురేఖతో పాటు పలువురు ఎమ్మెల్యేలు పాయం వెంకటేశ్వర్లు, తెల్లం వెంకట్రావు, ప్రముఖులు, భక్తులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. సీఎస్ శాంతికుమారి, టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు కూడా కల్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. ప్రముఖులు, రాజకీయ నాయకులు ఆలయానికి వచ్చిన వేళ పరిసరాల్లో పోలీసులతో పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు. సీతారామచంద్ర స్వాములవారి కల్యాణం అనంతరం సీఎం రేవంత్ రెడ్డి దంపతులకు ఉపాయంలోని లక్ష్మీ తయారు అమ్మవారి ఆలయంలో వేదపండితులు ఆశీర్వదించారు. సీఎంను సన్మానించిన ఆలయ అధికారులు సీతారాముల చిత్రపటాన్ని ప్రసాదాన్ని అందజేశారు.

కన్నుల పండువగా శ్రీరాముడి శోభాయాత్ర

కాషాయ మయమైన నగర వీధులు

జెండా ఊపి ప్రారంభించిన గవర్నర్ జిష్ణుదేవ్

బందోబస్తులో 20 వేల మంది పోలీసులు

వివరాలు 2లో

కొత్తగూడెంలో ఎర్త్ సైన్సెస్ యూనివర్శిటీ

ముఖ్యమంత్రి రేవంత్ వరం

- మైనింగ్ కళాశాలను ఎర్త్‌సైన్సెస్ గా అప్ గ్రేడ్
- అభివృద్ధి దిశగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా
- ఫలించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృషి
- దేశంలోనే మొట్టమొదటి ఎర్త్‌సైన్స్ యూనివర్సిటీ
- జాతీయస్థాయిలో భద్రాద్రి కొత్తగూడెంకు ఖ్యాతి
- సీఎం రేవంత్ కు తుమ్మల ధన్యవాదాలు

02

రబ్బర్ స్టాంప్ సీఎం రేవంత్ రెడ్డి

మంత్రివర్గ విస్తరణ ఏఐసీసీదే తుది నిర్ణయమని పీసీసీ చెప్పడం సిగ్గుచేటు

సచివాలయంలో ఏఐసీసీ ఇంఛార్జీ రివ్యూ చేయడమా?

తెలంగాణలో కాంగ్రెస్ పాలన భ్రష్టు పట్టింది

కాంగ్రెస్ సర్కార్ పై నిప్పులు చెరిగిన కేంద్ర మంత్రి బండి సంజయ్

మహా : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రబ్బర్ స్టాంప్ లా మారారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. సచివాలయం నుండి ఏఐసీసీ ఇంఛార్జీ మీనాక్షి నటరాజన్ మంత్రుల కమిటీతో రివ్యూ చేయడమేందని ప్రశ్నించారు. మంత్రివర్గ విస్తరణ విషయంలో ఏఐసీసీ అధిష్టానానిదే తుది నిర్ణయమని పీసీసీ అధ్యక్షులు చెప్పడం సిగ్గు చేటన్నారు. "రాష్ట్ర మంత్రివర్గంలో ఎవరుండాలి? ఎవరు వద్దు? ఎవరికి చోటు కల్పించాలనేది ముఖ్యమంత్రి విచక్షణాధికారం.

మిగతా 3లో

చెప్పులు మోసిన చరిత్ర నీది

మోదీ, అమిత్ షా అనుమతి లేకుండా సంజయ్ టిఫిన్ కూడా చెయ్యరు

కేంద్ర మంత్రికి కౌంటర్ ఇచ్చిన మహేష్ కుమార్ గౌడ్

మహా : ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా అనుమతి లేకుండా కేంద్ర మంత్రి బండి సంజయ్ కనీసం టిఫిన్ కూడా చెయ్యరని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. కేంద్రమంత్రనే విషయం మర్చిపోయి దిగజారి మాట్లాడుతున్నారని, అమిత్ షా చెప్పులు మోసిన చరిత్ర బండి సంజయ్‌దంటూ మండిపడ్డారు. కరీంనగర్ లో బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలకు మహేశ్ కుమార్ గౌడ్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలు, సన్న బియ్యం, హెచ్‌సీయూ భూములు, తెలంగాణ క్యాబినెట్ విస్తరణకు సంబంధించిన అంశాలపై కాంగ్రెస్ ప్రభుత్వంపై కేంద్ర మంత్రి ఆరోపణలు గుప్పించారు. ఈ మేరకు కౌంటర్ ఇస్తూ మహేశ్ కుమార్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు.

మిగతా 2లో

వరంగల్ బీఆర్ఎస్ సభపై నీలినీడలు

సభ అనుమతిపై సందిగ్ధత

సిటీ పోలీసు యాక్ట్ ను అమలు చేస్తున్నట్లు సీపీ ప్రకటన

మరో వైపు వరుస సమీక్షలలో కేసీఆర్ బిజీబిజీ

మహా : బీఆర్ఎస్ ఆవిర్భవించి 25 ఏళ్లు గడచిన సందర్భాన్ని పురస్కరించుకుని వరంగల్ లో రజతోత్సవ సభను ఘనంగా నిర్వహించాలని పార్టీ అధినేత కేసీఆర్ రంగం సిద్ధం చేస్తున్నారు. దీనిలో భాగంగా ప్రతిరోజు వివిధ జిల్లాల సమావేశాలు నిర్వహిస్తూ కార్యక్రమ నిర్వహణపై దిశానిర్ధేశం చేస్తున్నారు. అయితే వరంగల్ సభపై బిగ్ స్విస్ట్ నెలకొంది. ఈ సభ కోసం వరంగల్ పోలీసుల నుంచి ఇంకా అనుమతి రాకపోవడంతో సందిగ్ధం నెలకొంది. ముఖ్యంగా వరంగల్ లో సిటీ పోలీస్ యాక్ట్ అమల్లో ఉండడంతో బీఆర్ఎస్ రజతోత్సవ సభకు అనుమతి ఇస్తారా లేదా అనేది క్లారిటీలేదు.

మిగతా 2లో